మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తుంగభద్ర డ్యాం గేటు గల్లంతు..

- 70 ఏండ్లలో తొలిసారి ఘటన
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన యంత్రాంగం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 11 ప్రభాతవార్త :** తుంగభద్ర డ్యామ్ శనివారం అర్థరాత్రి వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతున్నది. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజల ను అప్రమత్తం చేశారు. వరద ఉధృతి కారణంగానే డ్యాం 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారు లు అంచనా వేస్తున్నారు. ప్రత్యేకత 70 ఏళ్లలో ఎప్పుడు ఇలా జరగలేదని చెబుతున్నారు. తుంగభద్ర నది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాతో పాటు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ప్రాంతంలో కొంతమేర ప్రవహిస్తుంది. ఈ క్రమంలో ఎక్కువగా కర్నూలు జిల్లాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే నిపుణుల బృందం పర్యవేక్షించిన తర్వాతే గేటుకు మరమ్మతు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. వరద ఉధృతి మిగతా గేట్లపై పడే అవకాశం ఉన్నందున 20 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కర్ణాటక మంత్రి శివరాజ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గేటు మరమ్మతు చేసే వరకు సుంకేసులకు వరద ఉధృతి కొనసాగనుంది. అయితే ఇప్పటివరకే లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా పోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. క్రస్ట్ గేట్ చైన్ లింకు తెగిపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు కర్ణాటక రాష్ట్రం కొప్పాల జిల్లా ఇంచార్జి మంత్రి శివరాజ్ మీడియాకు తెలిపారు. తుంగభద్ర ఆనకట్టను కృష్ణనదికి ఉపనదియైన తుంగభద్ర నదిపై నిర్మించారు. ఈ ఆనకట్ట కర్నాటకలోని హోస్పేట్ పట్టణానికి సమీపంలో ఉన్న సంగతి తెలిసిందే.



వరద ఉధృతికి కొట్టుకుపోయిన 19వ గేటు

# రోడ్డు పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, ఆగష్టు 11 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని వనపర్తి - పెబ్బేరు రోడ్డు నిర్మాణ పనులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరి శీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ త్వరలో పెబ్బేరు పట్టణంలోని కూడా రోడ్డు పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్‌లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ ఉపధ్యక్షులు నరసింహ పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే

# జానంపేట పీహెచ్‌సీ తనిఖీ

**మూసాపేట, ఆగష్టు 11 ప్రభాతవార్త :** జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ తనిఖీ చేశారు. మండలంలోని జానంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంత్రితో పాటు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదివారం ఆసుపత్రిలో తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది, ప్రభుత్వం నుంచి వచ్చే మందులు, ఆసుపత్రికి వచ్చే వివరాలను కనుక్కున్నారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. డెలివరీ రికార్డులను ప్రజలకు అందించే వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్, మాజీ ఎంపిపి భాగ్య కృష్ణయ్య, మాజీ జడ్పీటిసి బాల నర్సింహులు, మండల యువజన అధ్యక్షులు లక్ష్మికాంత్‌రెడ్డి, నాగరెడ్డి, వేముల ఎంపిటిసి సత్యనారాయణ, రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ నిరంజన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్యే



నిరసన వ్యక్తం చేస్తున్న సంఘాల నాయకులు

# కార్మికులు, రైతుల హక్కులను కాపాడుకుందాం

## ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు వ్యవసాయ, కార్మిక సంఘాల పిలుపు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 11 ప్రభాతవార్త :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, రైతు హక్కులను కాపాడుకుందామని ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అడ్డా మీటింగులు నిర్వహించారు. ఎల్లమ్మగుడి దగ్గరలోని జడ్పీ కమాన్ వద్ద జరిగిన మీటింగ్‌లో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్‌లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సామాన్యులకు మాటల్లో, సంపన్నులకు కార్పోరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని, అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో కార్పోరేట్లకే పెద్దపీట వేసిందని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా పటిష్టపరిచే చర్యలు నిర్దిష్టంగా ప్రకటించలేదన్నారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును (మంచిర్యాల వేలం వేయడానికి) సిద్ధపడిందని కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి లాభం చేకూర్చే ఏ చర్య తీసుకోకుండా, మోడీ ప్రభుత్వం -మిగతా3లో..

# విద్య, వైద్యానికి ప్రాధాన్యత

- అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం
- వనపర్తి జిల్లాకు క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్, హైవేలో ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తాం..
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ
- అట్టహాసంగా కొత్తకోట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

కొత్తకోట ఆగష్టు 11 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని రంగాలను ప్రభుత్వం సాధికారత సాధిస్తుందని, జిల్లాకు క్యాన్సర్ (స్క్రీనింగ్స్), హైవేలో ట్రామా సెంటర్లు మంజూరు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ఆదివారం మదనాపురం మండలంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన దామోదర రాజనర్సింహ హాజరై మార్కెట్ కమిటి నూతన చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యంగా విద్య, వైద్యం, సంక్షేమ, ఆర్థిక సాధికరతలపై బాధ్యత తీసుకొని ప్రజల అభివృద్ధికి శ్రీకారం చుడుతుందన్నారు. ప్రతి జిల్లాకు క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటుతో పాటు హైవేలో అక్కడక్కడ హెల్త్ ట్రామా సెంటర్లు వైద్యం కోసం అందుబాటులో ఉంచుతామన్నారు. దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రికి 35 కోట్ల రూపాయలకు కేటాయించి వైద్య సదుపాయాలను అందిస్తామన్నారు. కొత్తకోట కు కూడా 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రులలో 34 రకాల టెస్టులను చేసి పేదలకు ఆర్థికంగా సహాయ పడుతుందన్నారు. కాంగ్రెస్ మాటను ఇచ్చిందంటే అమలు అయ్యేంత వరకు శ్రమిస్తుందని అందుకు ఆరు గ్యారెంటీలు నిదర్శనమన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనిది తెలంగాణలో రెండు లక్షల రుణమాఫీని చేసి రైతాంగ శ్రేయస్సుకు ప్రభుత్వం ప్రాధేయపడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని గుర్తు చేశారు. ఆ దిశగా పయనించే కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టు కొమ్మలని అలాంటి బలాన్ని విస్మరిస్తే నాయకుడికి మనుగడ లేకుండా పోతుందని వెల్లడించారు. అనంతరం దేవరకద్ర, వనపర్తి ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ లో వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రిగా ఉన్న నిరంజన్ రెడ్డి ఏ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయలేదని మండిపడ్డారు. జలాల విషయంలో మాట్లాడిన ఆయన నేడు రైతుల కంట్లో ఆనందరం పరుగులు పెడుతుంటే కండ్లలో కారం పోసుకున్నట్లు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కొన్నూరు లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మండలంలోని కొన్నూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. మన ఊరు మనబడి కింద ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు మంజూరు అయిన నిధులే కాకుండా సామాజిక బాధ్యతతో పారిశ్రామిక వేత్త శరత్ రెడ్డి స్పందించి మౌలిక సదుపాయాల కోసం కొన్ని లక్షల రూపాయలను వెచ్చింది అభివృద్ధి చేయడం గర్వకారణమని మంత్రి దామోదర రాజనరసింహ కొనియాడారు. ఇలా అందరి స్పూర్తితో కూడా సరస్వతి నిలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాఠశాల భవనాలను, నూతన సబ్ స్టేషన్, హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, ఆర్డీఓ పద్మావతి, డిఈఓ గోవిందరాజులు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహణ అధికారి మల్లయ్య, తహశీల్దార్ అబ్రహం లింకన్, ఎస్సై శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న , కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, గోకరయ్య, సంజీవుడు, శేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, బోయేజ్, కృష్ణారెడ్డి, మిషేక్, సుభాస్, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్

# శేషవాహనంపై వెంకటేశ్వరస్వామి..

- మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ
- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర, ఆగష్టు 11 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే విశేషదినోత్సవం శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవిభూధేవి సమేతంగా -మిగతా3లో..



# 3గేట్ల ద్వారా దిగువకు..

- జూరాలకు భారీగా తగ్గిన ఇన్‌ఫ్లో
- నిండుకుండలా నారాయణపూర్ ప్రాజెక్టు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 11, ప్రభాతవార్త :** కృష్ణా బేసిన్‌లో వరద తగ్గుముఖం పట్టింది. కర్ణాటలోకి నారాయణపూర్, ఆల్మట్టి ప్రాజెక్టులకు వరద తగ్గింది. ఆదివారం జూరాల జలాశయానికి 65,000 క్యూసెక్కుల వరద చేరగా 3గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 21,714 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 37వేల526క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 9.942టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూరాల ఎడయ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 717, ఆర్డీఎస్ కెనాల్‌కు 150, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 62,725 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది. కర్ణాటకలోని ఆల్మట్టి డ్యాంకు 166,252 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 1,24,250 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 518.95మీటర్లు, 111.122 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 40వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 6వేల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 492.17మీటర్లు, 32.937టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

# మౌనరోదన..మూగవేదన..

## మూగజీవాల్లో ఉట్టిపడిన ప్రేమపాశం..

**దేవరకద్ర, ఆగష్టు 11 ప్రభాతవార్త:** ప్రేమాభిమానాలు మనుషుల మధ్యనే కాదు..మూగజీవాలమధ్య కూడా ఉంటాయి..దానికి ఈ సంఘటనే నిదర్శనం..ప్రస్తుతం సమాజంలో మనుషుల మధ్య ప్రేమాభిమానాలు రోజురోజుకు సన్నగిల్లుతున్న నేపథ్యంలో..నోరులేని మూగజీవాల మధ్య ఉట్టి పడిన ఈ ప్రేమపాశం..ఓ పాఠంలో కనిపించింది..దీనికి మన్యంకొండ వద్ద జరిగిన ఈ సంఘటన ఫోటోనే నిదర్శనం...దేవరకద్ర-మహబూబ్‌నగర్ అంతరాష్ట్ర రహదారి మధ్యలోని మన్యంకొండ స్టేజి సమీపంలో ఆదివారం రోడ్డు వెంట నడుచుకొంటూ వస్తున్న రెండు శునకాలలో రోడ్డు ప్రమాదంలో ఓ శునకం మృతి చెందింది. అయితే ఈ సంఘటన చూసిన రోడ్డుపైన ప్రాణాలు వదిలిన శునకం వెంబడే ఉండే సాటి సహచర శునకం తల్లడిల్లిపోయింది. ఇక చేసేది ఏమి లేక రోడ్డుపైన మృతి చెందిన సాటి శునకం రోడ్డు పక్కనే కాస్త దూరంలో దానిని చూస్తూ నోరులేని ఆ జీవి మౌనంగా రోదిస్తూ..మూగవేదనతో..అలాగే చాలా సేపు కూర్చుండిపోయింది. ఈ సంఘటన రోడ్డుపై నుండి వేళ్ళే వారిని ఎంతగానో కలచివేసింది. మూగజీవాల మధ్య ఉట్టిపడిన ఆ ప్రేమపాశం దృశ్యాన్ని వార్త తన కెమెరాలో బంధించింది.



మన్యంకొండ వద్ద మృతి చెందిన శునకం దీనంగా చేస్తున్న మరో శనకం

# పాఠశాల మూతబడి..

# శిథిలావస్థలో అంగన్‌వాడీ

- రోడ్డు లేక బస్సు రాకా..
- అభివృద్ధికి ఆమడ దూరంలో గౌతంపల్లి తండా
- కనీస సౌకర్యాలకు నోచుకోని తండావాసులు



పెద్దబావి తండా నుండి గౌతమ్‌పల్లి తండా రోడ్డు

**బాలానగర్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దబాయితండా గ్రామ పంచాయతీ పరిధిలోని హామ్లెట్ గ్రామంగా ఉన్న గౌతమ్‌పల్లి తండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కనీస సౌకర్యాలకు నోచుకోక రోడ్డు కూడా సరిగా బస్సు కూడా రావడం లేదు. తండాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాల మూతపడగా, ఉన్న అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని చిన్నారులు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. జాతీయ రహదారికి కేవలం 15కి.మీ. దూరంలో ఉన్న తండాకు స్కూల్ బస్సు రావడానికి రోడ్డు సౌకర్యం కూడా సరిగ్గాలేదు. తండాలో సిసి రోడ్లుగాని, డ్రైనేజీ వ్యవస్థ లేదు. తమ తండా గ్రామానికి దూరంగా ఉండడం వల్ల నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదని తండావాసులు వాపోతున్నారు. ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి తమ తండాపై ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు అండర్ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు కూడా పట్టించుకోవడం ఆరోపిస్తున్నారు. వర్షాలు పడితే రోడ్డు గుంతలమయమై కనీసం స్కూల్ బస్సు కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు తమపై దయ ఉంచి తమ తండాను అభివృద్ధి చేయించాలని ఈ సందర్భంగా తండావాసులు తెలిపారు.



మూతపడి ఉన్న పాఠశాల



శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడి భవనం

## పాలెం వెంకన్నకు వెండి ఆభరణాల వితరణ



వెంకటేశ్వరస్వామి ఆభరణాలు అందజేస్తున్న రాఘవేందర్ హారిక దంపతులు

**బిజినపల్లి, ఆగష్టు 11 ప్రభాతవార్త :** పాలెం శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారికి వరకాల రాఘవేందర్ హారిక దంపతులు తమ తల్లిదండ్రులైన వరకాల జయప్రద శ్రీరాములు జ్ఞాపకార్థం స్వా మి వారికి వెండి కిరీటం, కర్ణ భరణం, సూర్యకటారి, అమ్మవారికి కిరీటం సమర్పించారు. అంతకు ముందు దంపతులు స్వామివారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ఆభరణాల విలువ దాదాపు 5 లక్షల రూపాయలు ఉంటుందని ఆలయ ఈఓ సిహెచ్ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ మధ్య ఆశీర్వదించారు. కార్యక్రమంలో హరిప్రియ, వినయ్‌కుమార్, శ్రీలక్ష్మి, సాయిప్రసాద్, రామన్‌గౌడ్, ఆలయ సిబ్బంది బాబయ్య, ఉపాధ్యయులు గాడి సురెందర్, గోపాలస్వామి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**ఆత్మకూర్ ఆగష్టు 11 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన ప్రభావతి అనారోగ్యంతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు చికిత్స పొందుతున్న బాధితురాలు ఆదుకునేందుకుగాను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 50000 రూపాయల చెక్కును మంజూరి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంజూరి చేయించారు. ఈ మేరకు ఆదివారం రోజు మొత్తం క్యాంపు కార్యాలయంలో బాధితురాలు కుటుంబ సభ్యులకు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లిలో కొనసాగుతున్న అఖండదీపారాధన

**దేవరకద్ర, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో ఆదివారం శ్రీ రంగ నాయకస్వామి అఖండదీపారాధన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ప్రతి ఏడాది శ్రావణ మాసం ప్రారంభం రోజు గ్రామ సమీపంలో ఊరగుట్టపై కొలువుదీరిన శ్రీ రంగనాయకస్వామి అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. నెల రోజుల తరువాత స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ అఖండదీపారాధన పవిత్ర కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వమిస్తున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికంఖ్యలో పాల్గొన్నారు.



అలంకరణలో రంగనాయకస్వామి స్వామివారు

## గద్వాల బిఆర్ఎస్ ఇంచార్జ్ రేసులో ఇద్దరు..

**త్వరలో ప్రకటించనున్న మాజీ సిఎం కేసిఆర్**

**గద్వాల , ఆగష్టు 11, ప్రభాతవార్త:** గద్వాల బిఆర్ఎస్ ఇంచార్జి గట్టు మాజీ జడ్పిటీసీ బాసు శామల కానీ , ఆమె భర్త సర్పంచ్‌ల సంగం మాజీ అధ్యక్షులు బి.హన్మంత్ నాయుడుల ఇద్దరిలో ఒకరిని మాజీ సిఎం కేసిఆర్ త్వరలో ప్రకటిస్తారని గద్వాలలో జోరుగా ప్రచారం జరుగుతుంది రెండు సార్లు జడ్పిటీసీ గా ఉన్నత విద్యావంతురాలైన , మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు కోడలు మాజీ మంత్రి డీకే సమరసింహరెడ్డి ప్రధాన అనుచరుడైన బలిగేర నారాయణ రెడ్డి కూతురైన బాసు శామలను ఇంచార్జిగా నియయించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె కానీ పక్షంలో హన్మంతు నాయుడు పేరు దాదాపు ఖరారు అవుతుందని ప్రచారం జరుగుతుంది..

## తిరంగయాత్రను విజయవంతం చేద్దాం

**బిజేపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి**

**దేవరకద్ర, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలో ఈ నెల 14 వరకు తిరంగయాత్ర ను విజయవంతం చేద్దామని బిజేపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు. అలాగే ఈ నెల 13 నుండి 15వరకు ఘర్ ఘర్ తిరంగ యాత్ర కార్యక్రమాన్ని కూడ ఘనంగా నిర్వహించాల న్నారు. ఈ సందర్భంగా ఈ నెల 12 నుండి 14 వరకు మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ నెల 14న విభజన గాయాల స్మారక దినం సమ్మేళనాలు, సదస్సులు, నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలన్నారు. ఈ నెల 13 నుండి 15 వరకు అమరవీరుల స్మారక చిహ్నాలు, విగ్రహాల వద్ద పుష్పాంజలిని ఘటించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు.



కొండ ప్రశాంత్‌రెడ్డి

## రొడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి..!!

**భూత్పూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** కెఎంటి నెల్లూరు ట్రాన్స్‌పోర్టులో డ్రైవర్‌గా పనిచేసే పద్మ రాజ శివశంకరరాజు(48) శనివారం లారీ నెంబరు ఎంపి 39-యుడి 0459నెంబరు గల లారీని నడుపుతూ హైదరాబాద్ నుంచి కర్నాటకలోని హోసూర్‌కు బయలుదేరి వెళ్తూ అర్ధరాత్రి భూత్పూర్ మండలం అన్నాసాగర్ శివారులోని పెట్రోల్ పంప్‌కు సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రొడ్డు పక్కన ఉన్న పెద్ద గుంతలో బోల్తా పడగా, డ్రైవర్ పద్మరాజ శివశంకర రాజు తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ క్రమంలో శివశంకరరాజు తలకు, ముఖానికి బలమైన గాయాలై విపరీత రక్తస్రావంతో మృతి చెందినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. శవాన్ని శవ పరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు పద్మరాజ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



రొడ్డు ప్రమాదంలో మృతి చెందిన లారీ డ్రైవర్ పద్మరాజ శివశంకరరాజు

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి పిలుపు

**ఆత్మకూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆత్మకూరు మండల బిజెని అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజు మండలంలోని మూలమల్ల గ్రామంలో భాగంగా జాతీయ నాయకులైన మహాత్మా గాంధీ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ శక్తిమం లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యకమ్రంలో బిజెపి నాయకులు భగవంతు రెడ్డి వల్లూరు రవి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మూలమల్ల గ్రామంలో జాతీయ నాయకులకు పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న బిజెపి నాయకులు

# వట్టివేళ్ళతో వాసవిమాతకు పంచామృతాభిషేకం

- కొనసాగుతున్న వాసవిమాత వార్షికోత్సవ భ్రహ్మోత్సవాలు
- ఉపదేవతా మూర్తులకు అభిషేకం, సుగంధద్రవ్యాలతో మహామంగళ హారతి
- సాంప్రదాయరీతిలో కలశపూజ



దేవస్థానంలో కలశపూజ నిర్వహిస్తున్న భక్తులు



కలశప్రదిక్షణ నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 8వ వార్షికోత్సవ భ్రహ్మోత్సవాలు ఆదివారం కూడ ముమ్మరంగా కొనసాగాయి. ప్రతి ఏడాది అమ్మవారి భ్రహ్మోత్సవాలను స్థానిక ఆర్యవేశ్యులు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి భ్రహ్మోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఘనంగా ఉపదేవతా మూర్తులకు అభిషేకం**

ఈ సందర్భంగా ఉత్సవాలలోని రెండవకోజు ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి భ్రహ్మశ్రీ అలయ ప్రధాన అర్చకులు తరిమల హరిశంకరశర్మ అధ్వర్యంలో దేవస్థానంలో కొలువుదీరిన ఉపదేవతా మూర్తులకు అభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కలశపూజ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చుట్టూ కలశాలతో భక్తులు ప్రదిక్షణలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నిత్యార్చన, అష్టోత్తర కలశారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, మహామంగళహారతి తదితర పూజలను నిర్వహించారు.

**వట్టివేళ్ళతో వాసవిమాతకు పంచామృతాభిషేకం..**

ఈ సందర్భంగా అమ్మవారికి వట్టివేళ్ళతో వాసవిమాతకు పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. అమ్మవార్షి కోత్సవ భ్రహ్మోత్సవాలుఅలాగే ఈ పవిత్ర కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే అమ్మవారి మూల విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు. విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్‌బల్బులతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, చంద్రయ్యశెట్టి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్, కిశోర్‌లతో పాటు మహిళలు, స్థానిక అర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బిఎస్పీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి...

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి... బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఘణపురం కృష్ణ...**

**ఇటిక్యాల ఆగష్టు 11 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో మహనీయుల సిద్ధాంతాన్ని విస్తరింప చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇంచార్జి ఘణపురం కృష్ణ కార్యకర్తలకు సూచించారు. ఆదివారము ఉమ్మడి ఇటిక్యాల మండలం బీఎస్పీ పార్టీ కార్యకర్తల సమావేశం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మొదటి సామాజిక కార్యకర్త మహాత్మ జ్యోతిరావు పూలే మొదలుకొని బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరామ్ వరకు సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తరింప చేయాలన్నారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన ఓటు హక్కు గురించి ఖచ్చితంగా ప్రజలకు తెలపాల్సిన అవసరం బహుజన్ సమాజ్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రయాణించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరంగా పోటీ చేసి సత్తా చాటాలన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవులకు పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బహుజన రాజ్యం ఏర్పడుతుందన్నారు. జిల్లా స్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులతో పాటు కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల సత్తా చాటి ఎందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్ , జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రేపల్లె రాజు, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల స్థాయి నాయకుల మోహన్ రాజ్, ఆకేపోగు బిసన్న, గోపాల్, మధు, రామారావు, అదేవిధంగా కార్యకర్తలు శాంతిరాజు, ఆశన్న, నాగేష్ , లక్ష్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఎస్పి పార్టీ నాయకులు

# రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రను జయప్రదం చేయండి

**ఆత్మకూర్ ఆగష్టు 11 ప్రభాతవార్త :** మఖ్తల్ నియోజకవర్గంలో చేపట్టనున్న రాజీవ్ గాంధీ యాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ మఖ్తల్ నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రహమతుల్లా తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఆదివారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం గత సంవత్సరం రాహూల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ నుండి కన్యాకుమారి యాత్ర ద్వారా దేశంలో ఐక్యత పెరింగిదని అదే స్పూర్తితో ప్రస్తుతం రాజీవ్ గాంధీ జ్యోతియాత్రను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా మఖ్తల్ నియోజకవర్గంలో ప్రవేశించిన నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ ,సంఘీభాగ వంశీ , దేవరపల్లి కురుమన్న, రఘు గౌడ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# పెయింట్స్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆల

**- హాజరైన మున్సిపల్ చైర్మన్, ఇతర ప్రముఖులు..**

**భూత్పూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు, కరివెన గ్రామ మాజీ ఉప సర్పంచి బాల్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పెయింట్స్ షాపును ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి, పట్టణ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. బాల్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో పెయింట్స్ షాపును ఏర్పాటు చేసిన బాల్‌రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్తూర్ నారాయణగౌడ్, ముడా మాజీ డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూష సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం రాములు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు అజీజ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మొల్గర నర్సిహులుగౌడ్, మాజీ సర్పంచులు ఆకుల వెంకటయ్య, శ్రీనివాసులు, అంజనేయులు, బోల శేఖర్‌తో పాటు నాయకులు మొహ్మద్ సాధిక్, సత్తూర్ అశోక్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్, ఆకుల రాములు, పోలీస్ వెంకట్‌రెడ్డి, ఆగిరి సత్యం, సత్తూర్ తిరుపతయ్య గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి హాజరయ్యారు.



పెయింట్స్ షాపును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తదితరులు

# పేటలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

**నారాయణపేట టౌన్, ఆగష్టు 11 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణకాండకు నిరసనగా ఆదివారం పేట జిల్లా కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుభాష్‌రోడ్డు నుంచి సత్యనారాయణ కమాన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులపై జరుగుతున్న మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈరోజు బంగ్లాదేశ్‌లో జరుగుతున్నది రూపు మన దేశంలోని కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర ఈశాన్య రాష్ట్రాలలో కూడా జరుగుతున్నాయని, తెలుగు రాష్ట్రాలలో బంగ్లాదేశ్ దుస్థితి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా హిందుత్వ, జాతీయ వాదశక్తులు జాగృతం కావాలని పిలుపునిచ్చారు. అలాంటి పరిస్థితులు వస్తే రాజకీయ పార్టీలన్ని తమ తమ స్వార్థాలను వీడి హిందుత్వ రక్షణకై ఐక్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కాత్యవాహ మాద్యం ప్రభాకర్, మాజీ కేంద్ర ప్రభుత్వ విహెచ్‌పి అధ్యక్షుడు మంగలి నర్సింహులు, సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, కమలాపురం శ్రీనివాస్ రాము, పెద్దలు డా. క్యాతన్ రఘునాథ్, మెలగిరి కాంబ్లే, మరాటి వెంకట్రాములు, ప్రవీణ్, ప్రభాకర్, వడ్ల శ్రవణ్‌కుమార్, రవికుమార్, భరత్‌యాదవ్, సునిల్ మనీమోడితో పాటు విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ హిందూ వాహిని, ఎబివిపి, బికెఎస్ వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఉట్కూర్, ఆగష్టు 11 ప్రభాతవార్త :** మండల కేంద్ర పరిధిలోని మల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కతలప్ప కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మక్తల్, ఉట్కూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మక్తల్ బంద్‌కు పిలుపునిచ్చిన హిందు ఐక్యవేదిక

**మక్తల్‌టౌన్, ఆగష్టు11 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మక్తల్ పట్టణంలోని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఉదయం 10 గం.లకు పట్టణంలోని నల్లజానమ్మ దేవాలయం దగ్గర నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి జరుగుతున్నందుకు గాను నిరసన తెలియజేందుకు ఈ బంద్‌కు పిలుపునిచ్చామని తెలయజేశారు.

## 18.9 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**ఆయకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా**

**దేవరకద్ర, ఆగస్టు 11 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం ఆదివారం 18.9 ఫీట్లకు చేరింది. జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగుతుంది. అలాగే ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిసరఫరా కూడ కొనసాగుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

## వివాహవేడుకలో కొండ ప్రశాంత్‌రెడ్డి



వివాహ వేడుకలో పాల్గొన్న కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర, ఆగస్టు 11 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం రేకులంపల్లిలో ఆదివారం జరిగిన నిరంజన్‌రెడ్డి వివాహవేడుకల్లో దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ యూత్ నాయకులు, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సిఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ఆగష్టు 11 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణం 12వ వార్డ్‌కు చెందిన లబ్ధిదారులు సరోజ భార్త రమేష్ కి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సిఎం సహాయ నిధి క్రింద 1 లక్ష 2 వేలు రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, విజయ్, చంద్రశేఖర్, నరసింహ, వెంకటస్వామి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డోలారోహణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల..



డోలారోహణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** భూత్పూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు ఇప్పలపల్లి రామేశ్వరరావు, మొల్గర నర్సింహులు గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, బోల వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజానర్సింహాకు ఘన సన్మానం

**కొత్తకోట ఆగష్టు 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా ను కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జెయం మిషేక్ శాలువతో ఘనంగా సన్మానించారు. మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం కు ముఖ్యతిథులుగా వచ్చిన మంత్రిని శాలువతో సత్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపట్టిన పల్లెపాగు ప్రశాంత్‌ను శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రిని సన్మానిస్తున్న మిషేక్

## అవోపా ఆధ్వర్యంలో చదరంగం పోటీలు

**జడ్చర్ల,ఆగష్టు 11 ప్రభాతవార్త :** విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించే క్రీడ అయిన చదరంగ పోటీలను అవోప ఆధ్వర్యంలో జడ్చర్లలోని గీతశ్రీ హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షుడు ఎలిశెట్టి మురళీకృష్ణ ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో ఆలోచన మేధశక్తిని పెంచే చదరంగ పోటీలతో పాటు వివిధ కార్యక్రమాలు మరిన్ని చేపడతామన్నారు. ఈ చందరంగ పోటీకి జూనియర్, సబ్ జూనియర్, సీనియర్లతో కలిసి దాదాపుగా 200ల మంది వరకు పాల్గొన్నారు. కార్యక్రమంలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎం అధ్యక్షులు మురళీకృష్ణ, కోస్గి తహసిల్దార్ బక్కా శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో అవోప అధ్యక్షులు ఎలిశెట్టి మురళీకృష్ణ, కార్యదర్శి శివకుమార్, నటరాజ్ శశిధర్‌లు పాల్గొన్నారు.


చదరంగం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఇంటింటా జెండాను ఎగురవేయాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్**

**నారాయణపేట టౌన్,ఆగష్టు 11 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటా తిరంగా జెండా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ అన్నారు. దేశ, జాతీయ సమైక్యత పెంపొందించాలన్నా ఉద్దేశంతో ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13 నుంచి 15 స్వాతంత్ర దినోత్సవం వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించిన సమైక్యత చాటు కోవాలని కోరారు. ప్రధాని పిలుపు మేరకు నారాయణపేట జిల్లాలో ప్రజలంతా తమ ఇళ్ళపై జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ సమైక్యతను చాటాలని కోరారు.


తిరంగా జెండాతో బిజెపి
జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి కవిత..!!

**భూత్పూర్,ఆగష్టు 11,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి అంజనేయులు కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోతులమడుగు గ్రామ మాజీ ఉప సర్పంచి కోట్ల కిష్టయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఈటి బి.గోపాలంకు ఘన సన్మానం

**మక్తల్,ఆగష్టు 11 ప్రభాతవార్త :** సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పిఈటి బి. గోపాలంను ఆదివారం సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ఒలింపిక్ భవన్‌లో జరిగిన మేనేజ్‌మెంట్ కమిటి సమావేశంలో నారాయణపేట జిల్లాలో బి.గోపాలం చేసిన సేవలకుగాను ఆయనను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పి.మల్లారెడ్డి, విజయకాంత్‌రావు, జగదీశ్వర్ యాదవ్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## సార్ నేను ఎమ్మెల్యేను అయితా..

**మంత్రి దామోదరతో విద్యార్థి సంభాషణ**

**కొత్తకోట ఆగష్టు 11 ప్రభాతవార్త :** ఓ విద్యార్థిని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా పెద్దాయక ఏమవుతావు అని అడిగితే అ విద్యార్థి మంత్రికి నేను ఎమ్మెల్యేను అయిత సార్ అని జవాబు ఇచ్చారు. ఈ సంఘటన మదనపురం మండలం కొన్నూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. అ సభలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిప్రాయాలను చెప్పాలని కోరారు. అందులో బన్నీ అనే 10 వ తరగతి విద్యార్థి వచ్చి మంత్రి అడిగే ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. పెద్దయ్యాక ఏమవ్వాలనుకున్నావు అని అడిగితే నేను ఎమ్మెల్యేను అయిత సార్ ,ఎమ్మెల్యేనై ఏ గ్రామానికి ఏ అవసరం ఉందొ అది ఇచ్చేస్తా అని చెప్పడంతో మంత్రితో పాటు అందరు ఆశ్చర్యపోయారు. అనంతరం మరో విద్యార్థులు ఒకరు కలెక్టర్, ఒకరు పోలీస్ అవుతామని చెప్పడంతో మంత్రి వారిని అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**జడ్చర్ల,ఆగష్టు 11 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి గాయాలు కావడంతో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్లకు చెందిన ఎండీ సలీం కుమారుడు సమీర్ (21)ఆదివారం ఉదయం జడ్చర్ల ప్రధాన రహదారిపై చర్చి వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో సమీర్ బైక్ నుంచి కింద పడ్డాడు. అదే సమయంలో డీసీఎం రావడంతో సమీర్ చేతిపైనుంచి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలైన సమీర్‌ను అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతిచెందినట్లు కుటుంబీకులు, స్నేహితులు తెలిపారు.

## శేషవాహనంపై వెంకటేశ్వరస్వామి..

(మొదటి పేజీ తరువాయి)

ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కార్మికులు, రైతుల హక్కులను కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి మోసం చేసిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిందని, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి తూట్లు పొడిచిందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తుందని, తిరిగి 12 గంటలు పని విధానం అమల్లోకి తెస్తుందని ఆరోపించారు. కార్మిక, రైతు, వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని, దేశంలో అత్యధిక ధనవంతులకు కార్పోరేట్ వర్గాలకు ఆదాయ సంపదపై టాక్స్ పెంచి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని, నాలుగు లేబర్ కోడ్లను విద్యుత్ సవరణ బిల్లును 2002 రద్దు చేయాలని, 73 షెడ్యూల్డ్ పరిశ్రమ జిఓలను సవరించి పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకులు వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణికే నేరుగా గనులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు పరచాలని ప్రతి ఒక్కరికి పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటీ పెన్షన్ ఇవ్వాలని, రోజుకు ఉపాధి కూలీలకు 600 కూలీ ఇవ్వాలని, ఇన్‌కం టాక్స్ పరిధిలో లేని అసంఘటిత కార్మికులకు 7500లు నెలకు జీవన భృతిగా చెల్లించాలని తదితర డిమాండ్లను అమలుపరచాలని కోరారు. ఇందులో సిఐటియు జిల్లా కోశాధికారి బి. చంద్రకాంత్, టౌన్ సిఐటియు కన్వీనర్ రాజ్‌కుమార్, జాంగిర్, భవన నిర్మాణ కార్మికులు మహిళా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా.. ప్రయాణం సాగేదెలా..

**నరకంగా మారిన గద్వాల,**
**ఐజ,రాయచూరు రహదారులు**
**గుంతలు చూసే ప్రజల గుండెల్లో గుబులు**
**పట్టించుకోని మంత్రులు,**
**ఎమ్మెల్యేలు, అధికారులు**


గుంతలు మయంగా మారిన గద్వాల,ఐజ రహదారి

**గద్వాల ,ఆగష్టు 11 ప్రభాతవార్త :** గద్వాల,ఐజ, ధరూర్, రాయచూరు ప్రధాన రహదారులు గుంతలు వడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ఉమ్మడి జిల్లా ఇచార్జ్ మంత్రి దామెదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడు ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామి రెడ్డి, మాజీ జడ్సి చైర్మన్, జిల్లా రహదారులు, పంచాయతీ రాజ శాఖ అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారులు గుంతలు పడి ఉండటంతో వాహనదారులు నరక యాతన పడుతున్నారు. కుర్వపల్లి, పెద్దపల్లి, అమరావాయి, సద్దలోనిపల్లి, తాటికుంట, బింగిదొడ్డి, స్టేజిలలో ఆర్అండ్బి రహదారి గోతులు పడి ఉండడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా కొండపల్లి, రేవల్లి గ్రామాలకు వెళ్లాలంటే వాహనదారులు పడే నరకయాతన అంతా, ఇంతా కాదు. జిల్లా కేంద్రం గద్వాల నుంచి ఐజ సుమారు 30 కి.మీ, గట్టు 30 కిమీ, శాంతినగర్ కూడా 35 కిమీ ఉంది. అదే విధంగా కొండపల్లి, రేవల్లి రహదారి అంతా ఎక్కడ చూసినా గుంతల మయంగా ఉండటంలో అటుగా ప్రయాణం చేయాలంటేనే. ప్రజలు జంకుతున్నారు. ఆర్అండ్బి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుంతల్లో కనీసం మట్టి తొలించాలని వాహనదారులు, రైతులు అన్నారు. గత ఐదారు సంవత్సరాల నుండి ఈ రహదారులు గంతలు పడి ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్,ఆర్అండ్బి అధికారులు స్పందించడం లేదని రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సిపిఐ, సిపిఎం, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యవైఖరిని తప్పు పడుతున్నారు. గుంతలు పడి ఉన్న గద్వాల, ఐజ రహదారిని సత్వరమే పనులు చేపట్టాలని అచల పక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని రైతులు, ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఈ గుంతలు రహదారుల పై రోజు ప్రయాణం చేయాలంటే తల ప్రాణం తోకకు వస్తుందని ద్విచక్ర వాహనాలు నడిపే వారు అంటున్నారు. కొద్దిగా అదుపు తప్పితే ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ప్రయాణికులు లబో డిబో అంటున్నారు. ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణ రావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యే లు కృష్ణ మోహన్రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ సరిత, జిల్లా అధికారులు, స్పందించి పూతనంగా రహదారుల పనులు చేపట్టాలని ప్రజలు రైతలు కోరుతున్నారు. మేళ చెర్వు చౌరస్తా, ధరూర్ మండల కేంద్రంతో జిల్లా లోని సుమారు 230 గ్రామాల్లో, జిల్లా కేంద్రంలో రహదారులు అస్త వ్యాస్తంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు.

# మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయం

**వార్డు విజిటింగ్‌లో భాగంగా పలు అభివృద్ధి**
**పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవంలో**
**మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**


మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్



వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్


**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 11 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. 4,5 వార్డులు వినాయకనగర్, జయశంకర్ కాలనీలో నూతన కమాన్‌ను ప్రారంభించారు. 9వ వార్డు పాలకొండలోని శ్రీ దత్తకాలనీలో కొంతకాలంగా మంచినీటి సమస్య ఉందని తెలుసుకున్న చైర్మన్ మిషన్ భగీరథ మంచినీటి సమస్య ఉందని తెలుసకున్న చైర్మన్ మిషన్ భగీరథ మంచినీటి పైప్‌లైన్ వేయించి ఆదివారం ప్రారంభించారు. అదే విధంగా 20వ వార్డు నంబర్ ఎంప్లాయిస్ కాలనీ మర్లులో చైర్మన్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డుల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడే శుభ్రం చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయన వెంట వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కో ఆప్షన్ మెంబర్ హర్షద్ అలీ, కౌన్సిలర్ వనజ వెంకటయ్య, పాలకొండ శ్రీను, రామస్వామి, తిరుపతయ్య, పురుషోత్తం, వెంకటేష్, రమేష్, ప్రభాకర్, ముక్తార్, వాజీకిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పామాపురం పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం

**కొత్తకోట ఆగష్టు 11 ప్రభాతవార్త :** ఈ పాఠశాలలో ఎటు వైపు చూసినా పచ్చని హరివిల్లు స్వాగతం పలుకుతోంది. అంతేకాదు ఇక్కడ అడుగుపెట్టిన వెంటనే ప్రకృతి సోయగం అలరిస్తోంది. ఇంతటి పచ్చని హరివిల్లు సోయగం ఉన్న స్కూల్ ఉండేది ఎక్కడో కాదు కొత్తకోట మండలం పామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిండు పచ్చదనంతో పాఠశాల ఆవరణ విద్యార్థులను ఇట్టే ఆకర్షిస్తోంది. పాఠశాలలో మొక్కల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్థుల చేత మొక్కలు నాటింటే కార్యక్రమాన్ని క్రమంగా నిర్వహిస్తున్నారు. ఆ మొక్కలు ఏపుగా పెరుగుతుండటంతో పాఠశాలలో ఎటు చూసిన ప్రకృతి పులకరిస్తోంది . ఈ పాఠశాల ప్రవేశ ద్వారం నుంచి చిన్న చిన్న మొక్కలు స్వాగతం సుస్వాగతం అంటూ పలకరిస్తాయి. ఈ స్కూల్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు, పర్యవరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ పాఠశాలలో మొక్కల సంరక్షణకై అనునిత్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇక్కడ కృషి చేయడం విశేషం. ఇంతటి నిండు పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొని ఉన్న పాఠశాలలో నేటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని కూడా గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. జిల్లా డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల కృషిని అభినందించారు. కాలుష్య నివారణకు మొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందన్నారు. తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు విధిగా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రవితో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మొక్కలు నాటారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

## వివాహ వేడుకలో పాల్గొన్న చైర్మన్ ప్రహల్లాద్ రావు ..


వివాహ వేడుకలో పాల్గొన్న ఆలయ చైర్మన్ ప్రహల్లాద్ రావు

**గద్వాల ,ఆగష్టు 11,ప్రభాతవార్త:** గట్టు మండలం ఆరుగిద్ద గ్రామానికి చెందిన విరుపాక్షి రెడ్డి కుమారుడు రామచంద్రారెడ్డి వివాహ కార్యక్రమం రాయచూరు జిల్లా కేంద్రంలోని గంజిరైతు కళ్యాణ మండపంలో ఆదివారము మల్దకల్ ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు వివాహం వేడుకలో పాల్గొనినూతన వధూదరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు పద్మా రెడ్డి,వీరారెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేఫ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..


కేఫ్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్


**భూత్పూర్,ఆగష్టు11,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎండి ఖదీర్ ఏర్పాటు చేసిన సైబర్ నెట్ కేఫ్‌ను స్థానిక పట్టణ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మూస సాయిలు,మొహ్మద్ సాధిక్,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్,సత్తూర్ అశోక్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,మొహ్మద్ జహంగీర్,మొహ్మద్ ఆహ్మద్,ఆగిరి సత్యం, గడ్డం డీలర్ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు హెల్మెట్ల ప్రధానం

**కొత్తకోట ఆగష్టు 11 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం మీరాశి పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన అశోక్ కుమార్, శ్రీనిధి వివాహానికి టైలర్ నానమోని మన్నెం హాజరై వధూవరులకు ఆశీర్వదించి హెల్మెట్లను ప్రధానం చేశారు. ద్విచక్ర వాహన లపై వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదాలలో చాలావరకు తలకు హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలలకు తీవ్ర గాయాలు మృత్యువాత అడుతునడం నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. గత కొంతకాలంగా వనపర్తి పట్టణానికి చెందిన మన్నెం సమాజ సేవలో తన వంతుగా ద్విచక్ర వాహనదారులు రోడ్డు పై వెళ్తున్నప్పుడు తలలకు హెల్మెంట్లు ధరించి సురక్షితంగా ఇంటికి చేరాలని అవగాహన కల్పిస్తున్నారు. పిలుపు అందిన ప్రతి శుభకార్యాలకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి హెల్మెట్లను ప్రధానం చేస్తూ సమాజ సేవకుడిగా జనం గుండెల్లో నిలిచిపోతున్నారు. అలాగే ప్లాస్టిక్ నివారణలలో భాగంగా నిత్యవసరాల సరుకులు తెచ్చేందుకు వెళ్లే మహిళలకు ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని తన పొంత డబ్బులతో కాటన్ బ్యాగులను తయారుచేయించి. జిల్లా స్థాయి అధికారులు రాజకీయ నాయకులచే పంపిణీ చేయిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ శుభకార్యంలో టైలర్ జగదీష్, ఏసుప్రభు, అబ్దుల్లా, జి.ఎల్ మన్నెం తదితరులు ఉన్నారు.


వదువరులకు హెల్మెంట్ అందజేస్తున్న మన్నెం

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


మదనపురం మార్కెట్ యార్డ్ ని సన్మానించిన నాయకులు

**ఇటిక్యాల ఆగష్టు 11 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా మధనాపురం మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా పల్లె పోగు ప్రశాంత్ పదవి బాధ్యతలు చేపట్టడంతో ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా చైర్మన్ పల్లె పోగు ప్రశాంత్ ని ఇటిక్యాల, జమ్మిచెడు, అనంతపురం గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో జమ్మి చెడు చంటెన్న, యాక్తపురం ప్రభుదాసు,అనంతపురం నాగేంద్ర, తిమ్మాపురం రవి, దాసు తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలో నారాయణపేట విద్యార్థుల ప్రతిభ

**నారాయణపేట టౌన్,ఆగష్టు 11 ప్రభాతవార్త :** అంత ర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థుల ఆదివారం రోజు హైదరాబాద్ గచ్చి బౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్వెన్షనల్ మార్షల్ ఆర్ట్స్, ఛాంపియన్‌షిప్ పోటీలలో నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో నారాయణపేట జిల్లా కేంద్రానికి మాస్టర్ కేశవ్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్‌తో శిక్షణ పొందుతున్న శివ శంకర్, రిత్విక్ అద్వైత్, యం.అచల్‌లు బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ అశోక్ తెలిపారు. అంతర్జాతీయస్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నేపాల్ గ్రాండ్ మాస్టర్ సురేంద్ర శ్రేష్ఠ, భూటాన్ గ్రాండ్ మాస్టర్ రాకేష్‌కుమార్, కరాటే అకాడమి ఫౌండర్ కేశవ్‌గౌడ్, కింగ్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ భాషా ఖాద్రి, కోచ్ అశోక్, సత్యశంకర్, అమర్‌సింగ్, కన్నన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొని పతకాలు అందజేసి అభినందించారు.


కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు

# రాష్ట్ర ప్రభుత్వం నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలి

- అత్యధిక ఆదాయం నగరం నుంచే...
- మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం
- పాత పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలి
- కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి


కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**మెహిదీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త :** అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటని, నగరాభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సైతం కల్పించడం లేదన్నారు. నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లోని ఎస్‌బిఐ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు రూ.35 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన హాల్ ప్రారంభోత్సవానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే హైదరాబాద్ అత్యంత ప్రాముఖ్యత కలిగిన నగరమని, వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగర ప్రజల అవసరాలకు అనుగునంగా మౌలిక వసుతుల కల్పనకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నగరంనుంచే అత్యధిక ఆదాయం వస్తుందని, నిధుల కెటాయింపులో మాత్రం పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. హైటెక్ సిటీ ప్రాంత అభివృద్ధిపై చూపిస్తున్న శ్రద్ధ పాత నగరంపై గత ప్రభుత్వాలతో పాటు నేటి ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. గత ప్రభుత్వాలు పాత పట్టణాన్ని పట్టించుకోకపోవడంతోనే నేటికి పాతబస్తీ అద్వానంగా ఉందన్నారు. పాతపట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు, అంతర్గతరహదారులు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ, పార్కుల సుందరీకరణ, మూసీ సుందరీకరణ చేస్తేనే పాతపట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. నగర అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక, మాస్టర్ ప్లాన్‌ను రూపిందించి అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యదిక నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌతమ్‌రావు, దేవర వంశీ, రాహుల్ చంద్ర, వి.భుజేందర్‌కుమార్, అనీల్‌కుమార్, గంగాధర్, ముఖేష్, రజిణి, సుజాత కాలనీ అధ్యక్షులు శేశగిరిరావు, సెక్రటరీ అనంతరామ్, గోపాల్, విశ్వనాథ్, మిథున్, రమేష్ స్థానికులు ఉన్నారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో వృద్ధుడి నుంచి రూ.4లక్షలు దోపిడీ

## విశ్రాంత ఉద్యోగుల నుంచి సులువుగా దోచేస్తున్న సైబర్ దొంగలు

**హైదరాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త:** సైబర్ దొంగలు అధికంగా విశ్రాంత ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారని నగర సైబర్ క్రైమ్ బృందాలు చెబుతు న్నారు. ప్రతి బుధవారం సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నాగానీ, వరుసఘటనలు సంభవిస్తూనే ఉన్నాయంటున్నారు. ఆన్‌లైన్ లో అధిక శాతం నకిలీ ఉద్యోగాలే ఉంటాయని, అందులో చేరితే జీతం రాక పోగా, తమ బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బులు దోపిడీకి గురవుతాయంటు న్నారు. ముఖ్యంగా సాంకేతికతలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకున్న సైబర్ క్రిమినల్స్ వృద్ధులనే టార్గెట్ చేస్తారని, బాధితులు, ప్రజలు నిరం తరం జరిగే సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తాజాగా నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి(57)ని వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో మోసం చేసి రూ.4లక్షలు దోచేశారు సైబర్ దొంగలు. సైబర్ క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం, ఫేస్‌బుక్‌లో వర్క్‌ఫ్రమ్ హోమ్ పేరుతో వచ్చిన పోస్టును చూసిన బాధితుడు ఆ పోస్ట్‌లో ఉన్న లింకును తెరవగా, ఒక టెలిగ్రామ్ ఖాతాలోకి దారి తీసింది. అందులో పంపిన వీడియోలకు ఫీడ్ బ్యాక్ ఇచ్చి స్క్రీన్‌షాట్ పంపడమే అతడి విధుల్లో భాగమని టెలిగ్రామ్ గ్రూప్‌లో ఉన్న గుర్తు తెలియని వ్యక్తుల ముఠా నమ్మబలికింది. తొలుత బాధితుడికి చిన్న మొత్తాల్లో డబ్బులు పంపి నమ్మకం చొరగొన్న నిందితులు, తరువాత డబ్బు ఉపసంహరణకి చిక్కు పెట్టారు. బాధితుడు నగదు విత్‌డ్రా కొరకు అతని సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ లేదని మభ్యపెట్టి, అతడిని మరికొంత డబ్బు పంపమని కోరగా, రూ.4,42,600 పంపించిన బాధితుడు తాను మోస పోయినట్లు ఆలస్యంగా గ్రహించాడు.దీంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్ర యించగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అంతంత మాత్రంగా నీటి క్లోరినేషన్ ?



**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త** మహా నగరానికి సురక్షిత తాగునీటి పరఫరాలో జలమండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నీటి క్లోరినేషన్ నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు ప్రాణసంకటంగా పరిణమిస్తోంది. ప్రభుత్వం నీటి శుద్ధి చేసేందుకు క్లోరిన్ గ్యాస్‌పై రూ.కోట్లు వెచ్చిస్తున్నా.. ఆచరణ ఆమలు మేడి పండు చందంగా మారింది. మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి చివరి సర్వీస్ రిజర్వాయర్ వరకు క్లోరినేషన్ నిర్వహణ అంతంత మాత్రంగానే మారింది. ఫలితంగా నీటిలో తగిన మోతాదులో క్లోరిన్ మెయింటెన్ కాకుండానే సరఫరా కావడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నది నుంచి నీరు రిజార్వయర్‌కు చేరే క్రమంలో మట్టి, ఇతరత్రా వ్యర్థాలు కలిసి వస్తుండటంతో ప్రతి పాయింట్‌కు నీటి శుద్ధి అవసరం ఉంటుంది. క్లోరినేషన్ సరిగా జరగకపోవడంతో రిజర్వాయర్ అడుగు భాగంలో పేరుకుపోయిన మట్టి బ్యాక్టీరియా, ఇకోలి వైరస్‌కు కారణమవుతున్నాయి. మరోవైపు రిజర్వాయర్లలో చేరిన మట్టి క్లోరిన్‌ను తినేస్తోంది. క్లోరినేషన్ చేయకుండా నీరు సరఫరా కావడంతో జనం వాంతులు, విరేచనాలు, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు గురికాక తప్పదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

కృష్ణా, గోదావరి, మంజీరా, సింగూరు నదుల నుంచి తరలిస్తున్న జలాలపై మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ అంతంతగా తయారైంది. నదుల నుంచి మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల మీదుగా సర్వీస్ రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు సరఫరా అవుతోంది. మొదటి విడతగా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్లూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరగాల్సి ఉంది. కానీ సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో నీటి సరఫరా క్లోరిన్ మెయింటెనెన్స్ ప్రశ్నార్థకంగా తయారైంది. రిజర్వాయర్ వద్ద క్లోరిన్ రెండు పీపీఎం (పార్ట్‌పర్ మిలియన్) మెయింటెన్ జరగాలి. నల్లా ద్వారా వినియోగదారుడికి నీరు చేరే సమయంలో ఖచ్చితంగా అందులో 0.5పీపీఎం క్లోరిన్ మెయింటెన్ కావాల్సి ఉండగా ఆచరణలో లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సరఫరా సమయంలో క్లోరిన్ శాతంపై ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. రిజర్వాయర్‌లో నీటిలో క్లోరిన్ ప్రభావం తగ్గగానే తిరిగి కలిపితేనే ఆ నీటి నాణ్యత మెరుగు పడుతుంది. క్లోరిన్ శాతం నిర్దేశించిన దానికంటే తక్కువ ఉంటే ఆ నీరు సురక్షితం కానట్లే. క్లోరిన్ ప్రభావం లేని కారణంగా సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది నీరు ప్రజా ఆరోగ్యానికి హానికరంగా మారే ప్రమాదం లేకపోలేదు. నీటి శాంపిల్ సర్వేలో మాత్రం పలు రిజర్వాయర్ పరిధిలో క్లోరిన్ మెయింటెన్ కావడంలేదని బహిర్గతం కావడం ఆందోళన కలిగిస్తోంది. కొన్నిసార్లు ఔట్‌లెట్ టాప్ వద్ద సైతం క్లోరిన్ నిల్‌గా ఉండటం నిర్వహణ తీరుకు అద్దం పడుతోంది.

సర్వీస్ రిజర్వాయర్‌లో లాగ్‌బుక్ నిర్వహణ మొక్కుబడిగా తయారైంది. కేవలం ప్రధాన పాయింట్ మినహా మిగతా పాయింట్లల్లో ఎప్పటికప్పుడు లాగ్‌బుక్‌లో నమోదు లేదు. వారానికో సారి నమోదు చేస్తున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. నిబంధనల ప్రకారం ఎగువ నుంచి రిజర్వాయర్‌లోకి వచ్చి చేరే నీటి ప్రవాహంలో క్లోరిన్ శాతంతో పాటు దిగువ నీటిని విడుదల చేసే సమయంలో క్లోరిన్ శాతాన్ని లాగ్‌బక్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుంది. సర్వీస్ రిజర్వాయర్ నుంచి లైన్‌లకు నీటిని సరఫరా జరిగే సమయంలో సైతం క్లోరిన్ శాతాన్ని లాగ్‌బుక్‌లో నమోదు చేయాలి. గంట గంటకూ నమోదు చేయాల్సి ఉండగా ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని తెలుస్తోంది.

# క్షయ వ్యాధి వలయంలో బాలలు

## నగరంలో అత్యధికంగా నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త** క్షయ వ్యాధి బాలలను కబళిస్తోంది. గతంలో పెద్దవాళ్లకే ఈ వ్యాధి వస్తుందని భావించారు. కాని నేడు బాల్యంలోనే అత్యధిక అత్యధికంగా కేసులు నమోదవడం భయాందోళనలకు గురిచేస్తోంది. కేవలం హైదరాబాద్‌లోనే అత్యధికంగా 15శాతం మంది చిన్నారులు క్షయవ్యాధితో బాధపడుతున్నట్లు అధ్యయనంలో వెల్లడైంది. రాష్ట్రంలో క్షయవ్యాధి (టీబీ) మహమ్మారి బాల్యాన్ని కబళిస్తోంది. ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నా..ఏళ్లుగా పట్టిపీడిస్తున్న ఈ వ్యాధి సమూల నిర్మూలన సాధ్యం కావడంలేదు. పెద్దలు,పిల్లలు కలిపి ఏటా 60వేల మందికిపైగా టీవీ కోరల్లో చిక్కుకుంటున్నారు. 2023లో మొత్తం బాధితుల సంఖ్య సుమారు 64వేలకు చేరింది. వీరిలో సుమారు 8 శాతం మంది 15ఏళ్ళలోపు వయసు. పిల్లలుండడం గమనార్హం. కాగా హైదరాబాద్ నగరంలో 15 శాతానికిపైగా పిల్లలు క్షయ బారినపడుతున్నారు. ఈ వ్యాధి బారిన పడ్డ బాలలు 2017లో 10 శాతం నమోదవడగా, 2024 జూలై నాటికి అది 8శాతానికి తగ్గినా..పూర్తి నివారణ ఇంకా సుదూరంగానే ఉంది. పరిపూర్ణ చికిత్స పొందినవారిలో దాదాపు 90శాతం మంది వ్యాధిని పూర్తిగా జయించారని గణాంకాలు చెబుతున్నాయి. అవగాహన లేమి కారణంగా ఏటా పిల్లలు, పెద్దలు కలిపి 2వేల మందికిపైగా క్షయ కారణంగా చనిపోతున్నారు. పెద్దలో సుమారు 3శాతం, పిల్లల్లో 1 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. క్షయ వ్యాధి నివారణ కోసం శిశువు పుట్టిన 24 గంటల్లోపు క్షయను నివారించే బీసీజీ టీకా ఇస్తారు, లేదా పుట్టిన రెండేళ్ళలోపు ఎప్పుడైనా ఇప్పించవచ్చు. పుట్టే శిశువుల్లో దాదాపు 99శాతం మందికి బీసీజీ ఇస్తున్నట్లు అధికారిక గణాంకాలు చెబుతుండగా..క్షయ బాధిత బాలలు ఇంకా 8 శాతం ఉండడమేమిటన్నది ప్రశ్న. పిల్లలకు 10 నుంచి 12 ఏళ్ళు ఇచ్చేసరికి టీకా సమర్థత తగ్గడం దీనికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి బారిన పడుతున్న పిల్లల్లో 70శాతం మంది 12 నుంచి 15 ఏళ్ళ వయసు వారే. వ్యాధి సోకే పిల్లల్లో 3 నుంచి 5 శాతం మందికి మాత్రమే మందులు ఇవ్వగలుగుతున్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు ఇళ్ల వద్ద కాన్పు జరిగినా, శిశువులకు ఖచ్చితంగా బీసీజీ టీకా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కాగా క్షయ వ్యాధి ఇంట్లో పెదలకు సోకితే జుట్టు, గోళ్ల మినహా అన్ని అవయవాలకూ సోకే అవకాశాలున్నాయి.

ఎక్కువగా ఊపిరితిత్తులు, ఎముకలు, పేగులు, మూత్రపిండలు, మెదడు, వెన్నె ముకకు సోకుతుంది. ఇంట్లో పెద్దవారిలో ఎవరికైనా క్షయ సోకితే, ఆ ఇంట్లో ఆరేళ్లలోపు పిల్లలందర్నీ పరీక్షిస్తారు. పెద్దల నుంచి వారికి సోక కుండా ఉండేందుకు ఇసోనియాజిడ్(ఐఎన్‌హెచ్) మాత్రలు ఇస్తారు. వాటిని ఆరు నెలల పాటు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం ఉందిది. సుమారు 10 శాతం మంది పూర్తిస్థాయిలో మందులు వాడకపోవడంతో ప్రమాదకరంగా పరిణ మిస్తొందని నిపుణులు చెబుతున్నారు.

# దారి దోపిడీ చేస్తున్న ముఠా అరెస్టు

## - నలుగురి నిందితుల రిమాండ్

**మెహిదీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్యాసింజర్‌లా నటించి దారి దోపిడికి పాల్పడుతున్న ఓ ముఠాను గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను కుల్సుం పురా ఏసీపీ మునావర్ అలీ, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు కథనం ప్రకారం చిన్ననాటి స్నేహితులైన పవన్(21), దాస్ వంశీక్రిష్ణ(21), స్టీవెన్(21)తోపాటు బగ్గి సుజిల్‌కుమార్(17)లు గంజా యికి అలవాటుపడి పలు నేరాలకు పాల్పడుతుంటారు. ఈ క్రమంలో గత జూలై 28వ తేదీన పవన్, దాస్‌లు రేతిబౌలి పిల్లర్ నెంబర్ 35 సమీపంలో ఓ ఆటోను ఆపి తమకు ట్రైన్ టైం అయ్యిందని వెంటనే సికింద్రబాద్ రైల్వే స్టేషన్‌కు వెల్లాలని కోరడంతో అందుకు అంగీకరించిన ఆటో డ్రైవర్ ఇద్దరిని ఆటోలో ఎక్కించుకొని సికింద్రాబాద్‌కు వెళ్లే క్రమంలో రాణిగంజ్‌కు చేరుకోగానే ఆటోని ఆపారు. అదే సమయంలో వీరి ఆటో వెనుక ఒక ఇన్నోవా కారు వచ్చి ఆగింది.

వెంటనే అందులో నుండి స్టీవెన్‌తో పాటు సుజిల్ కుమార్‌లు దిగి మొత్తం నలుగురు కలిపి ఆటో డ్రైవర్‌ను ఆటో నుండి తమ కారులోకి బలవంతంగా ఎక్కించుకొని తిరుమలగిరి వైపు ఉన్న ఓ ఖాళీ స్థలంలోకి తీసుకెల్లి అతని నుండి రూ.7,800 లాక్కొని చేతికిఉన్న రెండు వెండి ఉంగరాలు, మెడలోని వెండి చైన్‌తో పాటు ఆటో డ్రైవర్ ఫోన్‌లోని గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయలు తీసుకున్నారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు నింధితులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసులోని పవన్, దాస్ వంశీక్రిష్ణ, సుజిల్ కుమార్‌లపై పలు కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో సబ్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషాతో పాటు సిబ్బంది ఉన్నారు.

# బోయినపల్లిలో కోడి పందాలు

## పోలీసుల అదుపులో నిందితులు

**హైదరాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త:** కోడి పందాలు నిర్వహించినందుకు 9 మంది అరెస్టయిన ఘటన బోయినపల్లి ప్రాంతంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే, బోయిన పల్లిలోని వెస్లీ టీచర్స్ కాలనీ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ వద్ద కోడి పందాలు ఆడుతున్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో, ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పందెం రాయుళ్ళపై దాడులు చేశారు. ఈ క్రమంలో 9మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3 కోడి పుంజులను, 7 సెల్‌ఫోన్లను, కోళ్ళ కాళ్ళకు కట్టే 24 కత్తులను, రూ.8,290 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నేడు బాలబాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం


బాలబాలికలను సత్కరిస్తున్న సౌమ్యామిశ్రా

## -రాష్ట్ర జైళ్ళశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యామిశ్రా

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** నేడు బాలబాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యామిశ్రా అన్నారు. ఆదివారం జీవిఆర్ కరాటే అకాడమి అధినేత గోపాల్‌రెడ్డి నిర్వహణలో శిక్షణ పొంది బెంగుళూరులో జరిగిన షోటో ఖాన్ జాతీ కరాటే పోటీ లలో రాష్ట్రం నుంచి 19 మంది విద్యార్థులు పాల్గొనగా కట విభాగంలో 17 బంగారు పతకాలు, రెండు రజత పతకాలు, కుమితి విభాగంలో 18 బంగారు, 1 రజిత పతకం మొత్తం 34 బంగారు, 3 రజిత పతకాలు సాధించి చాంపియన్‌షిప్ కప్‌ను కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా కరాటే అద్భుతంగా ప్రతిభకన బర్చిన బాలబాలికలను సౌమ్యామిశ్ర అభినం దించి ప్రసంగించారు. బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో ఇక రాకూడదని, మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవడం ఎంతో మంచిదన్నారు. చిన్నారులు బాల్యం నుండే చదువుతో పాటు అన్నిరంగాల్లో ప్రావీణ్యం పొందాలని, ఆయా రంగాల్లో ప్రోత్సాహం పొందినప్పుడే వారిలో ఉన్న ప్రతిభ వెలికితీసినవాళ్ళవుతారన్నారు. ఇందుకు ప్రముఖ పాత్ర వహించవలసింది తల్లిదండ్రులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ జి.ఎస్. గోపాల్‌రెడ్డి, నర్సింగరావు, కరీం, అమృతరెడ్డి గణ సంతోషిణిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత

## కసిరెడ్డి భాస్కరరెడ్డి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అధ్యాత్మికత,భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప నల్లపోచమ్మ దేవాలయ ధర్మకర్త శివకుమార్ ఆద్వర్యంలో పూజలను, అన్నదాన సమారాధనలను నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి నల్లపోచమ్మ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రాజీవ్‌గృహకల్ప భక్తులకు అన్నసమారాధన వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లపోచమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యువకులు,మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

## బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ


ర్యాలీలో మాట్లాడుడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఫీజుల రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లో పలువురు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 7వేల కోట్లు పెండింగ్‌లో ఉండటంలతో కోర్సులు పూర్తయిన వారికి ఆయా విద్యా సంస్థలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని మొత్తం ఫీజులు కట్టాకే సర్టిఫికేట్లు ఇస్తామని అంటున్నాయన్నారు. రెండో సంవత్సరం, మూడోసంవత్సరం విద్యార్థులకూ ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఫీజులు కట్టకపోతే క్లాసులకు సైతం రానీయని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో గ్రీన్ ఛానల్ పద్ధతిన మెస్ చార్జీలు చెల్లించాలన్నారు. 6 ఏళ్ల కింద నిర్ణయించిన ప్రకారమే ఇప్పటికీ చార్జీలు చెల్లిస్తున్నారని ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు మూడురెట్లు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడు తున్నారన్నారు. మెనూ పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికీ చాలా హాస్టళ్లు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అర్జున్, ప్రవీణ్, రుద్ర, అభి, చరణ్, వినయ్, తేజస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్‌గా వేద ప్రకాశ్‌యాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్‌గా సికింద్రాబాద్ న్యూ బోయిగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ.బి వేదప్రకాశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు ఇటీవల ఢీల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ వేదప్రకాశ్‌కు నియామకపత్రం అందించారు. అలాగే ఆయన్ను కరీంనగర్, ప్రొఫెసర్ జయశంకర్ భూపాల్‌పల్లిజిల్లాలకు ఇంచార్జ్‌లకు నియమించారు. ఈసందర్భంగా వేదప్రకాశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునా ఖర్గేలతోపాటు సిఎం రేవంత్‌రెడ్డి ఇతర ఓబిసినాయకులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పేదల పాలిట పెన్నిది 'ఉస్మానియా'

* నాటి అఫ్జల్‌గంజ్ ఆసుపత్రియే నేటి ఉస్మానియా ఆసుపత్రి *150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆసుపత్రి.. * ఎందరినో సమాజానికి వైద్యులను అందించిన హాస్పిటల్

**గోషామహల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో తనకంటూ ఉస్మానియా ఆసుపత్రి ప్రత్యేక స్థానాన్ని పొందింది. పేదల పాలిట ఉస్మానియా ఆసుపత్రి కల్పతరువుగా ఉంటూ ధర్మాసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రుల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. రోజుకు వేలసంఖ్యలో రోగులు ఇక్కడికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. 150 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన ఆసుపత్రి అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఏర్పాటై రాష్ట్రంలోనే అతిపెద్ద టీచింగ్ ఆసుపత్రిగా పేరుగాంచింది. 1866 సంవత్సరం ననుంచి పేదరోగులకు వైద్యసేవలు అందిస్తోంది. మొదట ఈ ఆసుపత్రిని అఫ్జల్‌గంజ్ ఆసుపత్రిగా పిలిచేవారు. కాలక్రమేణా 'ఉస్మానియా ఆసుపత్రి'గా రూపాంతరం చెందింది. అప్పట్లో ఆసిఫ్‌జాహి పాలకులలో ఐదవవాడైనవాబ్ అఫ్జల్ ఉద్దీల్ హైదరాబాద్ రాజధానిగా చేసుకుని పాలించేవాడు. హైదరాబాద్ మెడికల్ స్కూల్ అప్పటికే పనిచేస్తుంది. ప్రజల అవసరాలకు సరిపోయే విధంగా మొదటి సాలార్ జాంగ్ తురాబ్ అలీఖాన్ అప్పట్లో ప్రధానిగా ఉండేవారు. ప్రజల అవసరాలు తీర్చడానికి మూసీనదికి ఉత్తరాననమరో హస్పటల్ నిర్మించాల్న ఆలోచన ఆయనకు కలిగింది. దీంతో ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిఉన్న ప్రాంతంలో 1866లో నిర్మించారు. ప్రధాననఆసుపత్రికి అనుబంధంగా ఉండేది. అప్పట్లో గ్రీన్‌మార్కెట్ ఉండేది. 1908లో మూసీనదికి వచ్చిననవరదల్లో ఆసుపత్రి భవనం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత కొంతకాలానికి వాబ్ మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ దెబ్బతిన్న రెండంతస్తుల భవ నాన్ని పూర్తిగా తొలగించి ఆదే స్థలంలో నూతన భవనాన్ని నిర్మించడానికి సంకల్పించారు. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా ఈ ప్రాజెక్టు కొంత కాలం ఆపివేశారు. యుద్ధం ముగిసిన అనంతరం 1920లో ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభమ య్యాయి. 1925లో భవననిర్మాణం పూర్తయింది. ఈననూతనన భవనంలోకి అఫ్జల్‌గంజ్ ఆసుపత్రికి తరలించారు. ఖాళీచేసినన భవనంలోకి అప్పట్లో ఉస్మానియా మెడికల్ కాలేజిని తీసుకొచ్చారు. ప్రస్తుతం వైభవంగా కనిపించే ఉస్మానియా మెడికల్ కాలేజి భవనానికి 1956లో అప్పట్లో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు శంకుస్థాపన చేయగా 1962లో అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు 1963లో ఉస్మానియా ఆసుపత్రిలో సెంట్రలైజేషన్ డిపార్ట్‌మెంటునను ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య సౌకర్యార్థం ఈ ఆసుపత్రిలో 1965లో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేశారు. 1978లో నేత్రాలజీ విభాగాన్ని ప్రారం భించారు. 1986లో యూరాలజీ విభాగాన్ని ప్రారం భించారు. సుఖవ్యాధులు, ఎయిడ్స్ రోగుల నిర్ధారణ చేయడానికి ప్రత్యేకంగా సెక్సువల్లీ ట్రాన్స్‌మీటెడ్ (డీసిజిఎస్) ఎస్టీడి నెలకొల్పారు. ప్రస్తుతం పాత మార్చురీకి అనుగుణంగా 2001లో కోటి 14లక్షల రూపాయలతో ఆధునాతన మార్చురీని ఏర్పాటు చేశారు. 1874 సంవత్సరంలో 47154 ఔట్ పేషంట్లు, ఇన్‌పేషంట్లుగా 15,133మంది రోగులు అప్పట్లో పరీక్షలు జరిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఏడాదికి 7 లక్షల మంది ఔట్ పేషెంట్‌లు, ఇన్‌పేషంట్‌లుగా లక్షమందికి వైద్య సేవలు చేస్తున్నారు. ఉస్మానియా అస్పత్రిలో 24 విభాగాలు పని చేస్తున్నాయి.

కాగా ఇష్టానుసారంగా ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను గత ప్రభుత్వంపై ఉన్న కోపంతో బదిలీ చేసినట్లు జోరుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఏ ప్రభుత్వం ఉన్నా ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తూ పేదలకు కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా వైద్యసేవలను అందిస్తామని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ పొఫెసర్లను మారుమూల గ్రామాలకు, జిల్లాలకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ఉస్మానియా ఆసుపత్రికి రోజు రోజుకు రోగుల తాకిగి పెరుగుతుంది. కాని వసతులు మాత్రం లేకుండా పోయాయి.

నాటినుంచి నేటివరకు దినదినాభివృద్ధి చెందుతున్న ఉస్మానియా జనరల్ ఆసుపత్రి 38 ఎకరాల విశాలమైనఆవరణలో విస్తరించుకుంది. రోజు రోజుకు పెరుగుతున్న రోగుల వత్తిడిని తట్టుకునేందుకు ఎప్పటికప్పుడు ఉస్మానియా ఆసుపత్రి పరిధిని విస్తరిస్తోంది. ఓల్డ్‌బ్లాకుతోపాటు గోల్డెన్‌జూబ్లీ బ్లాకు ఖులీకుత్‌బ్‌షా డయాగ్నస్టిక్ సెంటర్, పేయింగ్ రూం, అధునాతనమైన నూతననమార్చురీ మెడికో లీగల్ ఏర్పాటు చేసి రోగులకు, మరణించిన వారికి సేవలు అందిస్తున్నారు. గోల్డెన్‌జూబ్లీ బ్లాకు ఔట్ పేషంట్‌లకు, ఎమర్జెన్సీ కేసులకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం పాత బిల్డింగ్ మూసివేసి ఐదు సంవత్సరాలు దాటిపోయింది. ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. ఖులీకుత్‌బుషా డయాగ్నస్టిక్ సెంటర్‌లోనిమెథాలజీ, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ, కార్డియోథెరసీన్,నన్యూరోసర్జరీ, అపరేషన్ వార్డ్, బ్లడ్‌బ్యాంకు, యాంజీయోగ్రిఫీ, ల్యాబ్, ఈకోరూం తదితర వార్డులలో వైద్యసేవలు అందిస్తున్నాయి. 1,168 పడకల సంఖ్యతో ఆసుపత్రిలో అన్ని హంగులతో అందుబాటులో ఉంచారు. అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ స్పెషలిస్ట్ హస్పిటల్‌గా ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థులకు అధునాతమైన విద్యా, పరిజ్ఞానాన్ని సకాలంలోఅందిస్తూ ఏటా అనేక మందిని డాక్టర్లను తీర్చిద్దితుంది. రాష్ట్రంలోనే అతిపెద్ద ధర్మాసుపత్రిగా పేరుపొందింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉస్మానియా అసుపత్రిలో నానాటికి, అనేక విభాగాలను పెంపొందించుకుంటూ పేద రోగులకు వైద్యసేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. రోజు రోజుకు కేసుల సంఖ్య పెరుగుతుండతో అందుకు అనుగుణంగా తగినచర్యలు తీసుకుని పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. ప్రస్తుతం 24 విభాగాలతో వైద్య సేవలను అందిస్తున్నారు. ఇందులో జపనీస్ సెంటర్ ఇంటర్‌నేషనల్‌కో- ఆపరేటివ్ ఏజన్సీ(జైకా) సహకారంతో అత్యంత అధునిక పరికరాలను సమకూర్చుకొని పేద ప్రజలకు వైద్య సేవలనుఅందిస్తున్నారు. ఖులీ కుత్‌బుషా పేయింగ్ రూమ్‌లు, ఆధునిక టెలిపోన్‌ఎక్చేంజ్, కార్డియాలజీ, ప్లాస్టిక్‌సర్జరీ, లిక్విడ్ అక్సిటిక్ ప్లాంట్‌లను, అక్యూట్ సర్జికల్ కేర్ యూనిట్, ఎయిర్‌కండిషన్,నన్యూరాలజీ, కార్డియాలజీ, థొరసికి నెప్రాలజీ,నన్యూరోసర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ప్రసుత్తం సూపర్‌స్పెషాలిటి వైద్యసేవలు అందిస్తున్నాయి.